

హైదరాబాద్‌లో రాష్ట్రపతి ముర్ము › 11

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



29న దీక్షా దివస్ › 10


శుక్రవారం FRIDAY 22.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 147 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

శుక్రవారం, సూర్యోదయం: 6-25, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి సాయంత్రం 6-07 వరకు. నక్షత్రం: ఆశ్లేష సాయంత్రం 5-09 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-38 నుంచి పగలు 12-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-40 నుంచి ఉదయం 9-25 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-24 నుంచి పగలు 1-09 వరకు. అమృతకాలం: పగలు 3-27 నుంచి సాయంత్రం 5-09 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# అదానీపై అమెరికా అరెస్ట్ వారెంట్



**అభియోగం** పోటీలేకుండా సోలార్ కాంట్రాక్ట్‌ల కోసం అధికారులకు భారీ ఎత్తున లంచాలు

**ఎవరిపై?** గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్‌తో పాటు మరో ఆరుగురు (వినీత్ జైన్, రంజిత్ గుప్తా, సైరిల్ కబానిస్, సౌరబ్ అగర్వాల్, దీపక్ మల్హోత్రా, రూపేశ్ అగర్వాల్)

**ఎంత లంచం?** 2,238 కోట్లు

లంచం డబ్బు కోసం అమెరికాలో బ్యాంకులు, ఇన్వెస్టర్లకు బురిడీ

**ఏ రాష్ట్రాల అధికారులపై అభియోగాలు!** ఏపీ, ఒడిశా, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్

**నిందితులు ఏం ఆశించారు?** సోలార్ ప్రాజెక్టులు చేజిక్కించుకోవడం ద్వారా వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లు ఆర్జించవచ్చని భావించారు.

## మోసం, లంచం ఆరోపణలపై కేసు నమోదు

- మేనల్లుడు సాగర్‌తోపాటు మరో ఆరుగురికి కూడా..
- సోలార్ ప్రాజెక్టుల కోసం అధికారులకు లంచాలు
- 2,238 కోట్ల లంచం కోసం రుణాలకు యత్నం
- మాయమాటలతో బ్యాంకులు, ఇన్వెస్టర్లకు బురిడీ
- ఎఫ్‌సీపీఏ పరిధిలోకి కేసు.. అగ్రరాజ్యం ఎంట్రీ
- నేరం రుజువైతే ఐదేండ్ల జైలు, భారీ జరిమానా?!
- అమెరికాలో కేసుతో అదానీకి కెన్యా భారీ షాక్
- ఎయిర్‌పోర్ట్, విద్యుత్తు లైన్ల కాంట్రాక్టులు రద్దు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): భారత కుబేరుడు, అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదైంది. యూఎస్ కోర్టు ఆయనపై అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది. మోసం, లంచం ఆరోపణలపై ఈ వారెంట్ జారీ చేశారు. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి › 7వ పేజీలో

## ఆడబిడ్డకో న్యాయం అదానీకి మరో న్యాయమా!

**ఎమ్మెల్సీ కవిత సూటి ప్రశ్న**



హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): జైలు నుంచి విడుదలయ్యాక ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం తొలిసారి స్పందించారు. ఎన్నిసార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని మోదీ.. అదానీవైపేనా? అని ప్రశ్నించారు. 'అఖండ › 12వ పేజీలో

## అదానీతో అంటకాగిన అందరికీ శిక్షపడాలి



ఏ పార్టీ వారైనా విచారణ జరిపించాల్సిందే

అదానీతో రేవంత్ సర్కార్ డీల్‌పై ప్రశ్నకు రాహుల్ వ్యాఖ్యలు › 7

**రాహుల్ వ్యాఖ్యలు రేవంత్ గురించి కాదు: భట్టి** › 12



**కావివి తొండ గుడ్లు ఇవి లగచర్ల వడ్లు** తొండలు కూడా గుడ్లు పెట్టని భూములంటూ సీఎం పేర్కొన్న లగచర్లలో పండిన వడ్లను ఆరబోస్తున్న ఓ మహిళ





**లగచర్లకు దన్నుగా ఎలుగెత్తిన ఖమ్మం** లగచర్ల ఫార్మా బాధిత రైతులకు సంఘీభావంగా ఖమ్మంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం భారీ ప్రదర్శన చేపట్టారు. రైతులు, గిరిజన మహిళలు, పార్టీ కార్యకర్తలు హాజరుకావడంతో ప్రధాన రహదారి కిక్కిరిసింది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతామధు, నాయకులు సండ్ర, కమల్‌రాజు, రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**రైతులకు అండగా నిలిచిన ఎర్రజెండా** లగచర్లలో వామపక్ష బృందం పర్యటించింది. ఈ సందర్భంగా బాధితులకు భరోసా ఇస్తున్న తమ్మినేని, పశ్య పద్మ, గోవర్ధన్ తదితరులు

## లగచర్ల ఉదంతంపై హక్కుల కమిషన్ సీరియస్

- **2 వారాల్లో నివేదిక ఇవ్వండి**
- **సీఎస్, డీజీపీలకు ఆదేశం**
- **తక్షణమే లగచర్లకు రానున్న ఎన్‌హెచ్ఆర్సీ బృందం**

హైదరాబాద్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): లగచర్ల ఉదంతంపై జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) సీరియస్ అయింది. లగచర్లలో ఏం జరిగిందో చెప్పాలని నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీలను ఆదేశించింది. తక్షణ › 2వ పేజీలో

## పట్నం విడుదలైతే ప్రమాదమేంటి?

- బయటకొస్తే ఆయన ఏం చేస్తారో చెప్పండి
- పారిపోనప్పుడు పార్కులో అరెస్టెందుకు?
- పెన్‌డ్రైవ్‌ను కోర్టు హాల్లో చూసే ప్రసక్తే లేదు
- మెడికల్ రిపోర్టులో క్వశ్చన్ మార్కులా?
- న్యాయం కోసం ఎన్ని కేసులైనా వేయొచ్చు
- పట్నం నరేందర్‌రెడ్డి కేసులో హైకోర్టు › 2

## 25న లగచర్లకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ › 2

**బాధిత రైతులతో మాట్లాడే అవకాశం**

## మానుకోటలో ధర్నాకు హైకోర్టు అనుమతి

**25న వెయ్యిమందితో నిరసన** › 2

# కాంగ్రెస్ కుట్రతో కడుపుమండి..

## అభివృద్ధి పేరిట మోసం.. తీర్మానాల పేరిట 'ఫోర్జరీ'.. లగచర్ల ఘటనకు కారణాలివే!

- ఊరిని అభివృద్ధి చేసుకుందామని చెప్పి రైతులకు మోసం
- సర్కారుకు వినతిపత్రం ఇద్దామంటూ సంతకాల సేకరణ
- వాటినే ఫార్మాకు సానుకూల తీర్మానాలుగా చిత్రీకరణ
- రైతుకు తెలియకుండానే సమ్మతించినట్టు పత్రాల సృష్టి
- పథకం ప్రకారమే భూసేకరణకు 6 నెలలుగా అడుగులు
- ఐదు గ్రామాల్లో రైతుల కండ్లకు కాంగ్రెస్ నేతల గంతలు
- ఫార్మా నోటిఫికేషన్‌తో భూముల్ని బ్లాక్‌చేసిన బ్యాంకులు
- విషయం తెలిశాక రైతుల్లో కట్టలు తెంచుకున్న ఆగ్రహం
- మమ్మల్ని మోసం చేశారంటూ కాంగ్రెస్ నేత శేఖర్‌పై దాడి
- ఆ రైతుల తిరుగుబాటుకు కొనసాగింపే.. లగచర్ల ఘటన
- తన భర్త రేవంత్ మనిషే అంటున్న మాజీ సర్పంచ్ భార్య
- ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న సంచలన నిజాలు

మహబూబ్‌నగర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఫార్మా క్లస్టర్‌కు బీజం వేసింది కాంగ్రెస్ నేతలు! రైతుల భూముల కోసం తండాల్లోని ఆ పార్టీ నాయకులను ఎర వేసిందీ 'అధికార' పెద్దలే! సీఎంను కలిసేలా చేస్తామని ఐదు గ్రామాల నాయకులకు చెప్పి.. వారి ద్వారా వినతిపత్రాలంటూ రైతుల సంతకాలు తీసుకొన్నదీ వారే! ఫార్మా క్లస్టర్‌కు ఒప్పుకున్నారన్నట్టుగా ఆ సంతకాలను రైతుల సమ్మతిగా వక్రీకరించిందీ ఆ పెద్దలే! తీరా ఫార్మా అసలు గుట్టు బయటపడ్డాక.. దొంగ తీర్మానాల మోసం తెలిసివచ్చాక.. సీన్ రివర్స్ అయ్యింది. తండాలు తిరగబడ్డాయి. లగచర్ల లడాయికి దిగింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు జాతీయస్థాయిలో చర్చనీయాంశం › 3వ పేజీలో



### మా ఆయన రేవంత్ మనిషే!

నా భర్త రాముసాయక్ సర్పంచ్‌గా పనిచేసిండు. మేము కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్లమే! ఇప్పటికీ కాంగ్రెస్ జెండాలు మా ఇంట్ల పట్టకుండా ఉన్నయ్! ఫస్ట్ చంద్రబాబు ఉన్నప్పటి నుంచీ చేసినం. అప్పటి నుంచీ రేవంత్‌రెడ్డి వెనకనే ఉన్నం. రేవంత్ మా ఇంటికి కూడా వచ్చిండు. ఒకరోజంతా ఉన్నడు. ఇప్పుడు రేవంత్‌సారుకు ఆయన తెలుసు కదా సార్! మా పార్టోనికి ఇట్లా ఇబ్బంది ఉందని చెప్పొచ్చు కదా! అరెస్టు చేయాలని పోలీసులు లెంకుతున్నరు. ఆయన ఎక్కడున్నాడో తెల్వదు. ఇల్లయితే ఇడిశిపెట్టి ఆపొద్దే పోయిండు. ఫోన్ బంద్ ఉన్నది.


- రుక్కమ్మ, రోటిబండతండా

## క్రిశాంక్‌పై మధ్యప్రదేశ్‌లో కేసు › 10

- **భోపాల్‌లో కోర్టుకు రావాలని నోటీస్**
- **కాంగ్రెస్ పాలనలో మొత్తం 11 కేసులు**
- **వాస్తవాలు చెప్పినందుకే టార్గెట్?**
- **అన్ని కేసుల్లోనూ సర్కారు అభాసుపాలు**

## 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు › 12

**9 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం**




# నా భూమి సర్వే చేసుకో

- రంగనాయక్‌సాగర్‌కు ఎప్పుడొస్తవ్ రేవంత్?
- నేను గుంట భూమి కూడా కబ్జా చేయలే
- రైతుల నుంచి నిబంధనల ప్రకారం కొన్నా
- రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- రైతులు, ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటం
- ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు



రుణమాఫీ అమలులో సర్కార్ విఫలమైంది. పిల్లలకు పురుగుల అన్నం, విషాహారం తినిపించడంతో దవాఖానల పాలవుతున్నారు. 11 నెలల్లో 42 మంది పిల్లలు చనిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే రేవంత్‌రెడ్డి నన్ను బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఎన్ని విధాలా మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసినా.. రైతులు, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని మేం ప్రశ్నిస్తూనే ఉంటాం. ఆరు గ్యారెంటీలను అమలు చేసేదాకా నిలదీస్తూనే ఉంటాం. - హరీశ్‌రావు

సంగారెడ్డి, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : 'రంగనాయక్ సాగర్‌లో గుంట ప్రభుత్వభూమిని గాని, ఇరిగేషన్ భూమిని గాని నేను కబ్జా చేయలేదు. నిబంధనల ప్రకారం రైతుల నుంచి 13 ఎకరాల పట్టాభూమి కొన్న. అంతే తప్ప గుంట ప్రభుత్వభూమి కూడా తీసుకోలేదు. తీసుకునే ఆలోచన కూడా నాకు లేదు, రాదు' అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. 'రైతులు ఏ భూమి అమ్మారో, ఏ మోకా అయితే చూపించారో దాని ప్రకారమే నేను కబ్జాలో ఉన్నా.. గుంట భూమి కూడా ఎక్కువలేదు' అని తేల్చిచెప్పారు. 'నాపై కబ్జా ఆరోపణలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రంగనాయక్ సాగర్ రావాలి. రేవంత్‌రెడ్డి సమక్షంలోనే నా భూమి సర్వే చేయిద్దాం. నేను అక్కడే ఉంటా.. రేవంత్‌రెడ్డీ.. రంగనాయక్ సాగర్ ఎప్పుడు వస్తావో చెప్పు' అని సవాల్ చేశారు. సంగారెడ్డి జిల్లా అందోలు › 10వ పేజీలో

## 7న ఆటోబంద్

- ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్సే కారణం
- ప్రాణాలు పోతుంటే ఏడాది సంబురాలా?
- డ్రైవర్లకు నెలనెలా రూ.15 వేలు ఇవ్వాలి
- రాష్ట్రస్థాయి సదస్సులో ఆటో జేఏసీ డిమాండ్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఆటోకార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు బంద్ చేపట్టాలని బీఆర్టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపునిచ్చారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం తెలంగాణ ఆటో జేఏసీ రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, ఏఐటీయూసీ ట్రాన్స్‌పోర్ట్ రంగం అధ్యక్షుడు సీవీబోసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా › 12వ పేజీలో

## మధ్యాహ్న భోజనంలో పురుగులు

**మాగనూరు స్కూల్‌లో మళ్లీ ఫుడ్ పాయిజన్**

- **24 గంటలు గడవకముందే నిర్లక్ష్యం**
- **విచారణ చేపట్టిన అదనపు కలెక్టర్**
- **డీఈవోపై వేటు, ముగ్గురికి నోటీసులు**
- **దవాఖాన ఫుడ్‌లోనూ పురుగులు**



హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఊట్కూర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ): నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆహారం కలుషితమై 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై 24 గంటలు గడవకముందే అదే స్కూల్‌లో మళ్లీ ఫుడ్ పాయిజన్ అయింది. మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ప్లేట్లలో పురుగులు తీసి చూపిస్తూ తమ ప్రాణాలంటే లెక్కలేదా అంటూ నిలదీశారు. స్కూల్‌కు › 12వ పేజీలో

## ప్రభుత్వ వైద్యమూ భారమే

దవాఖానల్లో చార్జీలు పెంచేసిన కర్ణాటక సర్కారు

- **50 - 100% పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం**
- **పేద, మధ్య తరగతి ప్రజలపై పడనున్న ప్రభావం**
- **ఇప్పటికే పెట్రో, మద్యం, పాల ధరల పెంపు** › 8